## నేడే శ్రీ దత్త జయంతి వేడుకలు




శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 3 : తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచా యతీ కొత్త కన్నలి గ్రామంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు నిర్వహిం చినట్లు బుధవారం దత్త భక్తులు తెలిపారు. సద్గురు శ్రీశ్రీశ్రీ దత్తానంద్ మహారాజ్ మార్గ నిర్దేశంతో ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించబడును. ఉదయం 6:00 నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దత్త హెూమం నిర్వహిం చబడును. మధ్యాహ్నం 12 గంటలకు ప్రసాద వితరణ, సాయంత్రం 7గంటల నుండి భజన బృందం, గంధం శ్రీనివాసులు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించబడును. అనం తరం దత్త హారతి కార్యక్రమాలు నిర్వహించబడును. ఈకార్యక్రమానికి భక్తులు పాల్గొని సద్గురు దత్తాత్రేయ భగవాన్ ఆశీస్సులు పొందాలని దత్త భక్త బృందం తెలిపారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



సీతారాంపురం పెన్ పవర్బిడిసెంబర్ 03:సీతారాంపురం గ్రామంలో బాల త్రిపుర సుందరి ఆశ్రమంలో బుధవారం తెల్లవారుజాము నుంచే అయ్యప్ప స్వాములు ఇరుముడులు ప్రారంభించారు. ఆశ్రమంలో ఉన్న 60 మంది అయ్యప్ప స్వాములకు ఈ భక్తిశ్రద్ధలతో ఇరుముడులు కట్టినారు. తరువాత అన్నదాని కార్యక్రమాన్ని ప్రారంభించి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూశారు. సాయంత్రం ఇరుముడులు కట్టుకొని ఆశ్రమం నుంచి బయలుదేరి బస్టాండ్ సెంటర్ మీదుగా ఎల్విఆర్ కాలేజ్ వద్దకు చేరి అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. దారి పొడవున అయ్యప్ప స్వామి శరణాలతో గ్రామ ప్రజలు ఆనందంతో పులకించి పోయారు.

## సుధా రామకృష్ణన్ ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



శ్రీకాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ 3 ఏఐసీసీ పరిశీలకులు, పార్లమెంట్ సభ్యులు సుధారామకృష్ణన్ ,మరియు పిసిసి పరిశీలకులు మదన్మోహన్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ సమీక్ష సమావేశం నిమిత్తం విచ్చేసిన సందర్భంగా రేణిగుంట ఎయిర్పోర్ట్ నందు ఆమెకు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులుఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు నాయుడు
## ముఖాముఖి కార్యక్రమం



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్ 3 :ఇలాగనూరు పంచాయతీ లో రైతు అన్న మీకోసం, పంచ సూత్రాలను వివరించారు, మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ ముఖి కార్యక్రమం ను చూపిండమ్ జరిగింది, ఈ కార్యక్రమం లో ఆయకట్టు సర్పంచ్ దావులూరు సుశేఖర్ నాయుడు, టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఇదూరు రామయ్య, పెళ్లూరు శివ, నక్క నాగూర్, ఎల్ల సిరి కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్, ఇలాగనూరు రైతు లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### దివ్యాంగులకు
## అందరూ అండగా నిలుద్దాం



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 3,దివ్యాంగులకు అందరూ అండగా నిలుద్దామని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఆర్. వెంకటస్వామి అన్నారు. బుధవారం గంగవరం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాశాఖాధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఆర్.వెంకట స్వామి ఇక్కడి పిల్లలకు భోజనము మరియు పాఠశాలకు ఉపయోగపడే ఆట వస్తువులను అందించారు. ఇందులో ఎం.ఈ.ఓ2 శ్రీనివాసులు, ఇంచార్జి ఎంపీడీవో ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు చెంగల్ రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్,ఐఈడీఎస్ ఎస్ఏ మురళి,ఐ.ఆర్.టి. సురేఖ,త్రిలోక్,పిఈటీ రమణ,అజీమ్ సీఆర్పీలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారుఆశ్రమ నిర్వాహకురాలికి సన్మానంపంచాయతీ కేంద్రం పరిధిలోని నడిమిపల్లెలో ఉన్న వికలాంగుల ఆశ్రమ నిర్వాహకురాలు గాయత్రీ కి పలమనేరు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మధుమోహన్ రావు,నందగోపాల్ కలిసి ఘనంగా సన్మానించారు.

# స్వానిధి-సంకల్ప అభియాన్ ద్వారా వీధి విక్రయదారులకు ఋణాలు పంపిణీ

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 3,:పట్టణ పురపాలక సంఘ ఆవరణము నందు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు ఎన్. అమరనాథ్ రెడ్డి చేతులమీద స్వానిధి సంకల్ప అభియాన్ 2025 కార్యక్రమము ద్వారా వీధి విక్రయదారులకు ఋణాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ..ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒక కుటుంబము ఒక వ్యాపార వేత్తలో భాగంగా మెప్మా మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు ఋణాలు ఇవ్వడమే కాకుండా వ్యాపార అభివృద్ధి కోసం వ్యక్తిగత ఋణాలు అందించడం, అలాగే వ్యాపారుల ఉత్పత్తులను ఈమార్కెటింగ్ చేయించడం,చాయ్ రస్తా,తృప్తి క్యాంటీన్లు, ఈజీ మార్ట్,అరకు కాఫీ లాంటి పెద్ద ఫ్రాంచైస్ తో అనుసంధానము చేసి వ్యాపార అభివృద్ధికి తగిన శిక్షణలు అందించడం జరుగుతోందన్నారు. మునిసిపల్ కమీషనర్ ఎన్వీ రమణా రెడ్డి మాట్లాడుతూ..వీధి విక్రయదారులందరికీ గుర్తింపు కార్డులు అందిస్తున్నామని,అందులో 996 మంది వీధి విక్రయదారులకు సుమారు రూ.2.20 కోట్ల రూపాయల బ్యాంకు ఋణాలను ఎమ్మెల్యే ద్వారా మంజూరు చేస్తున్నామని,వీధి విక్రయదారులకు మార్కెట్ నందు కూడా తగిన వసతులు కల్పిస్తామని,ఇంకనూ అర్హత కలిగి నమోదు కాని వారందరూ వార్డు సచివాలయము లేదా మెప్మా కార్యాలయము నందు గాని నమోదు చేసుకోవాలని




ఆయన అన్నారు. శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యంగా వీధివిక్రయదారులకు తక్కువ పెట్టుబడి కోసం ప్రైవేటు ఫైనాన్సుల దగ్గరకు అధిక వడ్డీలకు వెళ్తున్నారు.కావున, వారి ఆర్థిక బలోపేతం కోసం దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వము స్వానిధి సంకల్ప అభియాన్ 2025 కార్యక్రమం ద్వారా గతములో కంటే అధిక మొత్తములో తక్కువ వడ్డీకే (7శాతం) ఋణాలు మంజూరు చేస్తున్నామని,మొదటి విడత రూ.15వేలు, రెండవ విడత రూ.25 వేలు,మూడవ విడత రూ.50వేల వరకు మంజూరు చేస్తున్నారని, తీసుకున్న ఋణాలను సక్రమంగా చెల్లించి అధిక మొత్తములో ఋణాలు పొంది, మరింతగా వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని కోరారు. మూడవ విడత ఋణాలు సక్రమముగా చెల్లించిన వ్యాపారులకు ముద్ర లాంటి ఇతర పథకాల ద్వారా అర్హత మేరకు ఋణాలు అందించాలని సమావేశానికి హాజరైన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ను ఆయన కోరారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవము సందర్భముగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి 9 సంఘాలకు రూ.66 లక్షల రూపాయల బ్యాంకు ఋణాలను ఎమ్మెల్యే అందించారు. స్వానిధి సంకల్ప అభియాన్ 2025 కార్యక్రమములో మొత్తము 996 మంది వీధి విక్రయదారులకు రూ.2కోట్ల,28లక్షల,90వేల బ్యాంకు ఋణాలను మెగాచెక్కు ద్వారా అందించారు. ఇంత పెద్ద మొత్తములో వీధి విక్రయదారులకు ఋణాలు మంజూరు చేసినందులకు గాను వివిధ బ్యాంకు మేనేజర్లను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో బాలాజీ సూపర్ బజార్ చైర్మన్ ఆర్వీ. బాలాజీ,అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రాజన్న కౌన్సిలర్లు శారద సుబ్రహ్మణ్యం, సునీత నాగరాజు, కుమార్ శెట్టి,ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు,టీడీపీ నాయకులు బలరాం శెట్టి (కుట్టి),గిరిబాబు,ఖాజాపీర్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హరీష్,వివిధ బ్యాంకు మేనేజర్లు, మెప్మా సి.ఎమ్.ఎమ్. బాబా,మెప్మా సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బంది మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలచ్చురు మామిడి కాలువను పరిశీలించిన ఆర్డిఓ, తాసిల్దార్

పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 3:దిత్వా తుఫాన్ నేపథ్యంలో పెళ్లకూరు మండలం పాలచూరు మామిడి కాలువ నీటి ప్రవాహం పెరుగుదలని దృష్టిలో ఉంచుకుని అధికారులు బుధవారం పర్యటించారు. సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కిరణ్మయి ,పెళ్లకూరు మండల తాసిల్దార్ సిహెచ్ హరికృష్ణ, వీఆర్వో మోబినా, తదితర అధికారులు మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. మామిడి కాలువ ప్రవహించే కప్ప గుంట కండ్రిగ సమీపంలోని వంతెన వద్ద నీటి మట్టాలను అధికారులు స్వయంగా తనిఖీ చేశారు. నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత గ్రామాల ప్రజలకు అవసరమైన ముందు జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించారు. వర్షాలు అధికమైతే వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది రెవెన్యూ విభాగానికి సమాచారం అందించాలని కోరారు. మండలంలోని ఇతర గ్రామాల పరిస్థితులు కూడా పర్యవేక్షిస్తున్నామని అత్యవసర పరిస్థితులకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.



## "ఆత్మ" సౌజన్యంతో వ్యవసాయ శాఖ శిక్షణా కార్యక్రమం...




పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 3: మండల పరిధిలోని నెల్లబల్లి గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాయుడుపేట సబ్ డివిజన్ ఏడిఏ ఎం.నాగార్జునసాగర్ నిర్వహించినారు. ప్రస్తుతం మండలంలో పదిహేను వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. వరి పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారువరిలో కార్బన్డైజమ్ అనే మందుతో విత్తన శుద్ధి చేసుకోవాలని వివరించారు. నారుమడిలో నారు పీకే వారం రోజులు ముందు ఒక కేజీ కార్బోఫిరన్ గుళికలు వేసి వారం రోజులు నీళ్లు నిల కట్టి వారం తర్వాత నారు తీసి నాట్లు వేసినట్లయితే కాండం తొలుచు పురుగును నివారించవచ్చు అని తెలిపారు వరి నాట్లు వేసేటప్పుడు అడుగున ఒక ఎకరానికి ఒక బస్తా డి ఏ పి, ఒక బస్తా యూరియా కలిపి వేయాలని ఏ డి ఏ తెలియజేశార తిరుపతి ఆర్ ఎ పి ఎస్ శాస్త్రవేత్త భార్గవరామిరెడ్డి భూసారాన్ని బట్టి ఎరువుల వాడకం గురించి రసాయనిక ఎరువులకు బదులుగా జీవన ఎరువులు ఆజోల్ల, అజిటో బ్యాక్టర్ ఆజో స్పెరేలం, లాంటి జీవ నియంత్రణ పద్ధతులైన సుడోమోనాస్, వేప పిండి, వేప నూనె, ట్రక్కో గ్రామ పర్ణజీవి వంటివి వాడటం వలన సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపినారు. ఇలా వ్యవసాయ అధికారి సిహెచ్.విజయభారతి మాట్లాడుతూ అధిక యూరియా వాడకం వల్ల నష్టాలు,నానో వాడకం వల్ల ప్రయోజనాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయం గురించి జెడ్ బి ఎన్ ఎఫ్ ప్రాముఖ్యత గురించి ప్రజల ఆరోగ్యంపై రసాయనిక ఎరువుల ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

# వైకల్యం ఒక స్థితి మాత్రమే అడ్డంకి కాదు!

### బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.భాస్కర్

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 3,వైకల్యం ఒక స్థితి మాత్రమే అడ్డంకి కాదనిపలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.భాస్కర్ అన్నారు. బుధవారం గంగవరం ఉన్నతపాఠశాలలోని భవిత భవనం నందు ప్రతిభావంతులకు పలమనేరు మండల న్యాయ సేవా అధికార సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ ఆదేశాలు మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలమనేరు అడ్వకేట్స్ బార్ సోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.భాస్కర్ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. వైకల్యం అనేది శరీరానికి మాత్రమే మనసుకు కాదని వారిపై జాలిచూపడం,లోపాన్ని ఎత్తి చూపడం,హేళన చేయడం మానవత్వం కాదన్నారు. మనకు వీలైతే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి అందరిలో ఒకరిగా బ్రతకనిద్దామని తెలిపారు. వైకల్యం అనేది ఒక స్థితి మాత్రమే అడ్డంకి కాదని అన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్,




గంగవరం మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, హెచ్.ఎం.చెంగల్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రసాద్,రిటైర్డ్ ఆర్మీ వెంకటస్వామి,ఐఆర్టీలు సురేఖ,త్రిలోక్,కోర్టు సిబ్బంది,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సీతారామపురంలో ఆగని గుండెపోటు మరణాలు....




సీతారాంపురం పెన్ పవర్బిడిసెంబర్ 03.సీతారామపురం మండలంలో 46 గ్రామాలు ఉండగా సుమారు 25 వేల జనాభాతో సీతారాంపురం మండలం నిత్యం వైద్య నిమిత్తం కోసం నెల్లూరు ఆత్మకూరు, కడప వంటి ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేసుకోవాల్సి వస్తుంది. మారుమూల ప్రాంతం గా పేరుపడిన సీతారాంపురం మండలం కనుక నాయకులు గానీ అధికారులు గానీ ఎవరు దీని పట్టించుకోవడం లేదు. మండలంలో 2025 సంవత్సరంలో సుమారు 15 మంది గుండెపోటుతో మరణించిన వారు ఉన్నారు. మధ్యకాలంలో సీతారాంపురంలోని మారుబోయిన వెంకటరమణ 55 సంవత్సరాలు వ్యక్తి సరైన సమయంలో వైద్యం మందక మరణించాడు. సోమవారం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మహిమలూరు వెంకటేష్ 27 సంవత్సరాలు వైద్య సదుపాయాలు లేకే చనిపోయాడని గ్రామంలోని ప్రజలు వాపోతున్నారు. అటు పిహెచ్సిలో ఆక్సిజన్. మరియు పల్స్ పరికరాలు. ఈసీజీ

### గ్రామంలో క్యాన్సర్ బాధితులు కూడా ఎక్కువే..

పరికరాలు లేక ఎంతోమంది వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. సీతారామపురం పిహెచ్సి లో కూడా ఎటువంటి పరికరాలు కూడా లేకే ఈ పరిస్థితి నెలకొంటుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఒక్క సీతారాంపురం గ్రామంలోనే సుమారు 28 మంది క్యాన్సర్ బాధితులు ఉన్నారని ఏ ఒక్కరికి కూడా తెలియదు. ఇటీవల మధ్యకాలంలో ముగ్గురు మహిళలు క్యాన్సర్ బాధితుల చనిపోయారు. వీటిని ఎలా ముఖ్య కారణాలు వాటి గురించి ప్రజల్లో ఎవరిని అవగాహన కల్పించకుండా. అవగాహన లేకుండానే ఇటువంటి మరణాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికీ ఉదయగిరి నియోజకవర్గ ఎంతోమంది ఎమ్మెల్యేలు వచ్చిన ఒక సీతారాంపురం మండలం పరిస్థితిని. పట్టించుకోవడం లేదు. మండలంలో వైద్య సదుపాయాలు లేకనే మరణాలు ఎక్కువగా ఉన్నాయి. ఏ ఒక్క వ్యక్తికి చిన్న సమస్య వచ్చిన ప్రభుత్వ వైద్యశాల ఉండి కూడా గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకే ఆసక్తి చూపుతున్నారు. బ్లడ్ టెస్ట్ కి వెళ్లాలన్న. ఇతర టెస్టులకి వెళ్లాలన్న బయటికి ఆసక్తి చూపుతున్నారు. సీతారాంపురం మండలంలో 104 వాహనం. 108. వాహనాలు ఉండి కూడా మరణాలు సంభవిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో బీపీ మిషన్ కూడా లేకుండా నీ సంఘటన కూడా జరిగాయి. కనుక సీతారాంపురం మండలం లోని గ్రామ ప్రజలకు నాయకులు అధికారులు దయతలిచి వైద్య సదుపాయాలు కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

సీతారాంపురం పెన్ పవర్బిడిసెంబర్ 03:స్థానిక బెస్తకాలనీలోని ఎంపీపీ స్కూల్ లో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు జరిగాయి. అవయవ లోపాన్ని మరచి స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలని ఎంఈఓ షేక్ మస్తాన్వలి అన్నారు. దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తోందని, వాటిని తల్లిదండ్రులు తమ పిల్లలకు సద్వినియోగం కలిగేలా ఉపయోగించుకోవాలని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు..వైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదు అన్నారు. విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో - 2 ప్రవీణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడమ తిరుపతయ్య, పిడి ప్రభాకర్, టీచర్లు వెంకటేశ్వర రెడ్డి,హుస్సేన్, వెంకటేశ్వర్లు,రవికుమార్ , దివ్యాంగ పిల్లలు తల్లిదండ్రులు,ఐఈఆర్పి ఉపాధ్యాయులు విజయ్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## రేణిగుంట నందు పర్యటించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల



శ్రీ కాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ 3 :శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం లో గత ఎన్నికలలో పార్టీ ఓటింగ్ శాతం తక్కువ వచ్చిన ప్రాంతాలలో పర్యటించిన పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మరియు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో కలిసి పర్యటించి స్థానిక నాయకులు కార్యకర్తలతొ సమావేశం అయిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిఓటింగ్ శాతం తగ్గడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని రాబోయే రోజులలో ఓటింగ్ శాతం పెంచేవిధంగా ప్రణాళికలు రాచిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చెప్పటాలని సూచిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి .

## ఎక్సైజ్ చట్టంలోని లొసుగులు సరిదిద్దాలి

**- ఏపీ రైతాంగాన్ని ఆదుకోవాలి :**
**లోక్‌సభలో వైసీపీ ఎంపీ గురుమూర్తి.**



తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 3లోక్‌సభలో ఈరోజు జరిగిన 'సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు2025పై జరిగిన చర్చలో తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పొగాకు ఉత్పత్తులపై పన్నులు విధించడాన్ని సమర్థిస్తూనే, చట్టం అమలులో ఉన్న సాంకేతిక లోపాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. బిల్లుపై ఎంపీ గురుమూర్తి లేవనెత్తిన కీలక ప్రశ్నలు పరిశీలించినట్లయితే –సిగరెట్ల పొడవులో మోసాలు: సిగరెట్ల పొడవును బట్టి పన్నులు మారుతుంటాయి. అయితే, కొన్ని కంపెనీలు సిగరెట్ల పొడవును తక్కువగా చూపి (తప్పుడు డిక్లరేషన్ ద్వారా) పన్ను ఎగ్గొట్టే ప్రమాదం ఉందని, దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఎలాంటి పటిష్ట చర్యలు తీసుకుంటోందని ఎంపీ ప్రశ్నించారుయంత్రాలా? మనుషులా?: యంత్రాలతో తయారు చేసే బీడీలను, చేతితో చేసినవిగా చూపి పన్ను రాయితీలు పొందే వారిని ఎలా గుర్తిస్తారని, అటువంటి మోసాలను ఎలా అడ్డుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని అడిగారు. సరిహద్దుల అక్రమ రవాణా: తక్కువ పన్ను ఉన్న పొగాకు రకాలను, ఎక్కువ పన్ను ఉన్న చూయింగ్ టొబాకో'గా మార్చి ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి తరలించే అక్రమాలను ఎలా అరికడతారని ఎంపీ ప్రశ్నించారునికోటిన్ ఉత్పత్తులు: మార్కెట్లోకి కొత్తగా వస్తున్న ఓరల్ మరియు ట్రాన్స్‌డెర్మల్ నికోటిన్ ఉత్పత్తులకు సంబంధించిన పన్ను రేట్లను ఎప్పుడు ఖరారు చేస్తారని అడిగారుప్రభుత్వ ఆదాయాన్ని కాపాడుతూనే, ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీసే పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు ఈ బిల్లు దోహదపడుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో తుఫాను వల్ల నష్టపోయిన ఏపీ రైతాంగానికి అండగా నిలవాలని, నష్టపరిహారం మరియు పంటల బీమాను వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేడు డి డి ఓ కార్యాలయం ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే.**




కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 3:కావలి పట్టణంలోని రైల్వే రోడ్ లో ఉన్న మున్సిపల్ కార్యాలయం వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డిడిఓ ) కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్ ప్రోగ్రాం ద్వారా డి డి ఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే రోడ్ లో నూతనంగా అన్ని సదుపాయాలతో ఆధునికరించిన కావలి డివిజన్ డి డి ఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. కావున కావలి డివిజన్ పరిధిలోని డివిజనల్ స్థాయి అధికారులు అందరూ మరియు ప్రజాప్రతినిధులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా తెలియజేశారు.

